Telugu Bhakti Pages
www.telugubhakti.com

రాగము - కాంభోజి - ఆటతాళము

ఏమయ్య రామ బ్ర - హ్మేంద్రాదులకునైన
నీమాయ దెలియ వశమా?
కామారివినుతగుణ - ధామ కువలయదళ
శ్యామా నను గన్నతండ్రీ రామా॥ ॥ఏమ॥

సుతుడనుచు దశరథుడు - హితుడనుచు సుగ్రీవు
డతి బలుండనుచు గవులు
క్షితినాథుడనుచు భూ - పతులు కొలిచిరిగాని
పితపావనుడనుచు - మతిదెలియ లేరయిరి॥ ॥ఏమ॥

చెలికాడనుచు బాండ - వులు విరోధివటంచు
నల జరాసంధాదులు
కలవాడవని కుచేలుడు నెఱిగిరి గాని
జలజాక్షుడని నిన్ను - సేవింపలే రయిరి॥ ॥ఏమ॥

నరుడవని నరులు తమ - దొరవనుచు యాదవులు
వరుడనుచు గోపసతులు
కరివరద భద్రాది - పురనిలయ రామదాస
పరమాత్ముడని నిన్ను - భావింపలేరైరి॥ ॥ఏమ॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/